04-09-2020 ఉదయము : మురళి ఓంశాంతి "బాప్‌దాదా" మధువనము

" మధురమైన పిల్లలూ - మీరెప్పుడైతే పుష్పాలుగా అవుతారో, అప్పుడు ఈ భారతదేశము ముళ్ళ అడవి నుండి సంపూర్ణ పుష్పాల తోటగా అవుతుంది, మిమ్ములను పుష్పాలుగా చేసేందుకు బాబా వచ్చారు "

ప్రశ్న :- మందిరానికి అర్హులుగా అయ్యేందుకు ఏ విషయాల పై విశేష గమనమివ్వాలి ?

జవాబు :- మందిరానికి అర్హులుగా అవ్వాలంటే నడవడిక పై విశేష గమనమివ్వండి - నడవడిక చాలా మధురంగా, రాయల్‌గా ఉండాలి. ఇతరులకు అనుభవమయ్యేంత మధురంగా ఉండాలి. అనేకమందికి తండ్రి పరిచయమునివ్వాలి. మీ కళ్యాణం చేసుకునేందుకు బాగా పురుషార్థము చేసి, సేవలో లగ్నమై ఉండాలి.



ధారణ కొరకు ముఖ్య సారము:

1. ఆత్మిక సైన్యంగా తయారై పంచ వికారాల పై విజయం పొందాలి. తప్పకుండాపవిత్రంగా అవ్వాలి. శ్రీమతమునననుసరించి భారతదేశాన్ని పావనంగా చేయు సేవ చేయాలి.
2. ఈ అనంతమైన నాటకంలో ప్రతి పాత్ర ఆత్మాభిమానులుగా అయి నటించాలి. ఎప్పుడూ దేహాభిమానములోకి రాకూడదు. సాక్షిగా ఉండి ప్రతి ఒక్కరి పాత్రను చూడాలి.

వరదానము :- " స్వమానం ద్వారా అభిమానాన్ని సమాప్తం చేసే సదా నిర్మాన్ (నిరహంకారి) భవ "

ఏ పిల్లలైతే స్వమానంలో ఉంటారో వారికి ఎప్పుడూ అభిమానం రాజాలదు, వారు సదా నిర్మానులుగా (నిరహంకారులుగా) ఉంటారు. ఎంత పెద్ద స్వమానమో అంత హా జి అని అనడంలో నిరహంకారులు. చిన్న, పెద్ద, జ్ఞాని, అజ్ఞాని, మాయాజీతులు లేక మాయకు వశమైనవారు, గుణవంతులైనా లేక ఒకటి, రెండు అవగుణాలు గలవారైనా

అనగా గుణవంతులుగా అయ్యేందుకు పురుషార్థము చేయువారైనా, స్వమానంలో ఉండేవారు అందరికి గౌరవమిచ్చే దాతలుగా ఉంటారు అనగా స్వయం సంపన్నంగా ఉన్న కారణంగా సదా దయాహృదయులుగా ఉంటారు.



స్లోగన్ :- " స్నేహమే సహజంగా స్మృతి చేసేందుకు సాధనం. అందువలన సదా స్నేహీలుగా ఉండాలి, స్నేహీలను తయారు చేయాలి. "

-: ఓంశాంతి :-